క్లుప్తంగా

సచివాలయ భవనం ప్రారంభం



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్

ఎచ్చెర్ల: లావేరు మండలం లక్ష్మీపురంలో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేత రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు దన్నాన రాజీనాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, అలుపన నారాయణరెడ్డి, బొంతు సూర్యనారాయణ, ఎంపీడీఓ సురేష్, పంచాయతీరాజ్ డీఈ సీతంనాయుడు, పంచాయతీరాజ్ జేఈ అప్పన్న, నాయకులు కొల్లి ఈశ్వరరెడ్డి, కాగితాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గ ఆదాయం రూ.98వేలు



హుండీ ఆదాయం లెక్కిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని పాత బ్రిడ్జి రోడ్డులో ఉన్న కనకదుర్గ అమ్మవారి ఆలయంలో హుండీ కానుకల ఆదాయం రూ.98,916 ఆదాయం వచ్చినట్లు ఈవో శ్యామలరావు మంగళవారం తెలిపారు. 2023 అక్టోబర్ 10 నుంచి 2024 జనవరి 9 వరకు వచ్చిందని తెలిపారు. హుండీ లెక్కింపులో దేవదాయశాఖ ఈఓ సుకన్య, ఆలయ ధర్మకర్త, అర్చకులు ఎం.బుచ్చిబాబు, పెద్దలు పాల్గొన్నారు.

తలనీలాల వేలం వాయిదా

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో తలనీలాల వేలం మరోసారి వాయిదా పడింది. మంగళవారం సాయంత్రం నిర్వహించిన బహిరంగ వేలం ప్రక్రియలో గతేడాది వచ్చిన పాట ఆదాయం రూ.91 లక్షల కంటే తక్కువగా నమోదు కావడంతో ఈ పాటను కూడా పర్యవేక్షక అధికారి, శ్రీకూర్మం ఆలయ ఈవో జి.గురునాధరావు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. వేలం తేదీని త్వరలో ప్రకటిస్తామని ఆదిత్యాలయ ఈవో వి.హరిసూర్యప్రకాష్ తెలిపారు.

ఆదిత్యుని సన్నిధిలో ఎస్టీ కమిషన్ సభ్యులు



అనంత్‌నాయక్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ఈవో, ప్రధానార్చకులు

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామిని మంగళవారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జి.అనంత్‌నాయక్ దర్శించుకున్నారు. ఈవో వి.హరిసూర్యప్రకాష్, ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మలు గౌరవ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. ఈయన వెంట ఆర్డీవో రంగయ్య, తహశీల్దార్ వెంకట్రావ్, ఎస్టీ సంఘ నేత వాభ యోగి తదితరులున్నారు. విశాఖపట్నం జోన్-2 అసిస్టెంట్ కమిషనర్ రాజీవ్‌కుమార్, చెన్నై బీఎస్ఎన్ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ పి.మురళీమోహన్ కుటుంబసమేతంగా ఆదిత్యున్ని దర్శించుకున్నారు. ఈయన వెంట వైఎస్సార్‌సీపీ నేత ద్వారపు అజిత్‌కుమార్ ఉన్నారు.

తెరుచుకున్న 93 అంగన్‌వాడీ కేంద్రాలు



శోభారాణి, ఐసీడీఎస్ పీవో

శ్రీకాకుళం క్రైమ్ : అంగన్‌వాడీల సమ్మె నేపథ్యంలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గర్భిణులు, పిల్లలు, బాలింతలకు ఇబ్బందిలేకుండా పౌష్టికాహారాన్ని అందజేశామని శ్రీకాకుళం నగర ఐసీడీఎస్ పీఓ శోభారాణి మంగళవారం పేర్కొన్నారు. ఇన్‌చార్జిలుగా వ్యవహరిస్తున్న వార్డు సచివాలయాల ఎంఎస్‌కేలు, వలంటీర్ల ద్వారా 90 శాతం మేర టీహెచ్‌ఆర్ కింద సరుకులు పంపిణీ చేశామన్నారు. నగర పరిధిలో 176 సెంటర్లకు గాను మంగళవారం నాటికి 93 తెరుచుకున్నాయని చెప్పారు. యూనియన్ నాయకుల బెదిరింపులకు భయపడి కొందరు వెనకడుగు వేస్తున్నా.. ఐదుగురు సూపర్‌వైజర్లుతో కలిసి వారిని విధుల్లో చేరేలా చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో మంగళవారం మధ్యాహ్నం నుంచి విధులకు చేరని అంగన్‌వాడీ వర్కర్లకు షోకాజు నోటీసులు పంపిస్తున్నామని, అప్పటికీ చేరకపోతే పదిరోజుల్లో ప్రభుత్వం తీసుకునే చర్యలకు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.

ఇంజినీర్లకు సహకరించండి

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఖరీఫ్‌లో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వంశధార నది, కాలువల్లో తగినంత నీటి లభ్యత లేనందున రైతులకు కావాల్సిన నీటిని అందించలేకపోయామని బీఆర్‌ఆర్ వంశధార ఎస్ఈ డోల తిరుమలరావు మంగళవారం తెలిపారు. జిల్లా రైతాంగం ఈ విషయం అర్థం చేసుకుని వంశధార కాలువల నీటిపై ఆధారపడి రబీ పంటలు వేసేందుకు ముందుకురావద్దని కోరారు. పశువులకు తాగునీరు, గ్రామాల్లో ప్రజల నిత్యావసరాల కోసం మాత్రమే చెరువుల్లో నీటిని నింపుతున్నామని పేర్కొన్నారు. ఇంజినీర్లకు సహకరించాలని కోరారు.

ప్రజారంజక పాలన

- ప్రజా సంకల్పయాత్ర స్ఫూర్తితో పథకాల అమలు
- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



ఎచ్చెర్ల క్యాంపస్: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రజా సంకల్పయాత్ర స్ఫూర్తితో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ప్రజా సంకల్పయాత్రకు ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం కుశాలపురం బైపాస్ కూడలిలో కేక్ కట్ చేసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, మండల పార్టీ అధ్యక్షుడు ముద్దాడ శంకర్, నాయకులు మైలపల్లి కామరాజు, లింగాల లక్ష్మణ, దొంక వెంకటరమణ పాల్గొన్నారు.

రణస్థలం: ప్రజా సంకల్పయాత్రలో ప్రజలకు హామీ ఇచ్చిన వరాలు కంటే అధికంగా ఫలాలను సీఎం జగన్‌మోహన్ రెడ్డి అందించారని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. ప్రజా సంకల్పయాత్రకు ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా జె.ఆర్.పురంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల పార్టీ అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, జె.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పిల్లా ఆనందరావు పాత్రుడు, నాయకులు పచ్చిగుళ్ల సాయిరాం, దన్నాన సీతారాం, సుంకరి కిషోర్, సత్యం, బోనెల శేఖర్ టేకి బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

జి.సిగడాం: ప్రజా సంకల్ప పాదయాత్రకు ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా సర్వేశ్వరపురం కూడలిలో వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏర్నేన ప్రకాశరావు, రాష్ట్ర డైరెక్టర్ మామిడి బలరాం, సర్పంచులు చందక సతీష్, ఎంపీటీసీ సభ్యులు కుమరాపు రమేష్‌నాయుడు, నాయకులు కుమరాపు శ్రీనివాసరావు, మునగపాటి ఆదిత్య వర్మరాజు, మీసాల దానకర్ణ, సూర్యనారాయణ, సత్యనారాయణ, పారదేశం పాల్గొన్నారు.

గార: ప్రజాసంకల్ప పాదయాత్రతో జగనన్న చరిత్ర సృష్టించారని డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం గారలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పీస గోపి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, సర్పంచ్ మార్పు పృథ్వీరాజ్, ఎంపీటీసీ ముద్దాడ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.



రణస్థలం: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సాయికుమార్



గార: వైఎస్సార్ విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు



జి.సిగడాం: సర్వేశ్వపురంలో కేట్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

నేత్రపర్వంగా దీపోత్సవం



నారాయణ తిరుమలలో దీపాల వెలుగులో శ్రీనివాసుడు



దీపాలతో భక్తులు



కోదండ రామాలయంలోదీపారాధన

శ్రీకాకుళం కల్చరల్: ధనుర్మాసం సందర్భంగా పట్టణంలోని పలు ఆలయాలలో దీపారాధనలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మంగళాశాసన పాశురం చదువుతూ దీపాలను వెలిగించి వేడుకలు జరిపారు. పి.ఎన్.కాలనీలోని నారాయణ తిరుమల కొండపై వెలసిన వేంకటేశ్వరస్వామిని పూలతో అలంకరించి అర్చనలు చేశారు. అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసులు మంగళా శాసన పాశురం చదివి గోదాదేవి రంగనాథుని వేడుకున్న విధానాన్ని భక్తులకు వివరించారు. అనంతరం సహస్రదీపాలంకారణ చేశారు. వాణి సంగీత కళాక్షేత్రం నిర్వాహకులు దుంపల ఈశ్వరరావు ఆధ్వర్యంలో స్వామివారికి భక్తి గీతాలాపనలు జరిగాయి. పాలకొండ రోడ్డులోని కోందరామాలయంలో అర్చకులు బంకుపల్లి శేషాచార్యులు ఆధ్వర్యంలో దీపాలు వెలిగించారు. చిన్నబజారులోని దుదివారి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో భక్తుల దీపారాధన నిర్వహించారు.

తూర్పుకాపులకు ప్రాధాన్యమివ్వాలి



ఐక్య నినాదం చేస్తున్న సంఘ నాయకులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో అత్యధిక సంఖ్యలో ఉన్న తూర్పు కాపులకు పార్లమెంట్ టికెట్ కేటాయించాలని అన్ని పార్టీలకు తాము అభ్యర్థిస్తున్నామని జిల్లా తూర్పు కాపు సంక్షేమ సంఘం ప్రతినిధులు కోరారు. శ్రీకాకుళం నగరంలో ఓ ప్రవేటు ఫంక్షన్ హాల్‌లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా పెద్దపాడు సమీపంలో తూర్పు కాపు సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి 8 సెంట్లు స్థలాన్ని అందించిన దాతలలకు కృతజ్ఞతలు తెలిపారు. ఏడాదిలోపే భవన నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇచ్ఛాపురం నుంచి శ్రీకాకుళం వరకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోను తూర్పు కాపులు గణనీయమైన సంఖ్యలో ఉన్నారని, ఎంపీ సీటు కేటాయింపులో తమను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. సమావేశంలో సంఘ ప్రతినిధులు పాండ్రంకి రమేష్ నాయుడు, ఇజ్జాడ శివన్నారాయణ, కొండాల గణేష్, కరణం శ్రీనివాసరావు, కొమ్ము రమణమూర్తి, కద్దాల శ్యామసుందరరావు, రౌతు సూర్యనారాయణ, జి.ఆర్.జి నాయుడు, కోన అప్పారావు, ఇప్పిలి సత్యనారాయణ, కనుగుల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం



ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరంలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



గార: పూసర్లపాడులో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు



జి.సిగడాం: జగన్నాథవలస సచివాలయంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని వక్తలు పేర్కొన్నారు. సచివాలయాల పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు నిర్వహించారు. పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్

గాయత్రికి డాక్టరేట్



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ)/ శ్రీకాకుళం: సంఘసేవకుడు మంత్రి వెంకటస్వామి కుమార్తె ఎం.గాయత్రికి డాక్టరేట్ లభించింది. 'వెబ్ యూజర్ బిహేవియర్ ప్యాటర్న్ మైనింగ్ ఫ్రం స్ట్రీమ్స్ ఆఫ్ యూజర్ ఇంట్రాక్షన్స్' అనే అంశంపై జేఎన్‌టీయూలో పీహెచ్‌డీ పూర్తిచేసుకుని డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డును కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అందుకున్నారు. వర్సిటీ డైరెక్టర్, అకడమిక్ ఆడిట్ ప్రొఫెసర్ ఆర్.రాజేశ్వరరావు, ప్రొఫెసర్ పి.సతీష్‌ల పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేసినట్లు గాయత్రి తెలిపారు.

సాగుభూమి పట్టాల పంపిణీ



పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: గత ఇరవై ఏళ్లుకు పేదల సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు మంజూరు కావడంతో పేద రైతుల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం పాతర్లపల్లి, సంచాం, మరువాడ పంచాయతీలకు చెందిన పలువురు పేదలకు సాగుభూమి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి పేద రైతులను ప్రోత్సహించేందుకు పట్టాలు మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్, ఆర్ఐ శ్రావణి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, నాయకులు చినరామినాయుడు, గొర్లె రాధాకృష్ణ, మహంతయ్య, లోలుగు కృష్ణ, జక్కంపూడి అచ్చిరాజు, రెడ్డి రాము, కంబపు రామిరెడ్డి, రెడ్డి రామకృష్ణ, రెడ్డి ఆనంద్, మీసాల దాలినాయుడు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

10న సంక్రాంతి జనకవనం

శ్రీకాకుళం కల్చరల్: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఈ నెల 10న సాయంత్రం 5 గంటలకు 'సంక్రాంతి జనవకవనం' పేరిట సాహితీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సాహితీ స్రవంతి జిల్లా కన్వీనర్ కె.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

స్వాతీసోమనాథ్‌కు సత్కారం



శ్రీకాకుళం కల్చరల్: అండమాన్‌లో తారా ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు–2024లో సంప్రదాయం కూచిపూడి గురుకులం డైరెక్టర్ స్వాతీ సోమనాథ్ కూచిపూడి నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆమెను సత్కరించారు.

సాహిత్య అకాడమీ సంబరాలకు ఆహ్వానం

శ్రీకాకుళం కల్చరల్: రాష్ట్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఏలూరులో ఈ నెల 11న నిర్వహించనున్న సాహిత్య అకాడమీ సంక్రాంతి సంబరాలకు కవితా నిలయం నిర్వాహకులకు ఆహ్వానం అందిందని అధ్యక్షులు ఈవేమన, బి.కుమారరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమతో పాటు జంధ్యాల శరత్‌బాబు, బూర్జి కోటేశ్వరరావులను కూడా ఆహ్వానించారని తెలిపారు.

'కన్యాశుల్కం' ప్రదర్శకులకు అభినందనలు



శ్రీకాకుళం కల్చరల్: సుమిత్రా కళాసమితి ఆధ్వర్యంలో గత ఏడాది ప్రదర్శించిన 'కన్యాశుల్కం' నాటక ప్రదర్శనలో పాల్గొన్న నటీనటులు, సాంకేతిక వర్గానికి మంగళవారం పట్టణంలోని ఓ హోటల్లో ఘనంగా సన్మానించారు. సమిత్రా కళా సమితి అధ్యక్ష కార్యదర్శులు ఇప్పిలి శంకరశర్మ, గుత్తు చిన్నారావు, ఉపాధ్యక్షులు మండవల్లి రవి, కిల్లాన ఫల్గుణరావు, నక్క శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

సెక్టార్ అధికారుల నియామకం

రణస్థలం: నియోజకవర్గంలో 309 పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణకు సెక్టార్ అధికారులను నియమించినట్లు ఎచ్చెర్ల నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.పద్మావతి తెలిపారు. రణస్థలంలో తహసీల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, సెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్లు సనపల కిరణ్‌కుమార్, దిలీప్ చక్రవర్తి, టి.సత్యనారాయణ, పప్పల వేణుగోపాల్, ఎన్నికల డీటీ జి.కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

అపూర్వ సమ్మేళనం



రణస్థలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-1992 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక మంగళవారం ఘనంగా జరిగింది. ఆనాటి జ్ఞాపకాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

– రణస్థలం

అర్హులందరికీ పింఛన్లు



పింఛన్లు అందజేస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు



పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రఘురామ్

గార: అర్హులందరికీ పింఛన్లు అందిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. గారలో వైఎస్సార్ పింఛన్ కానుక సర్పంచ్ మార్పు పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మార్పు ధర్మారావు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, ఎంపీటీసీ ఆరంగి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు. దువ్వుపేట, తండ్యాలపేట సచివాలయాల పరిధిలోనూ పింఛన్లు పంపిణీ చేశారు.